క్లుప్తంగా

పారదర్శకంగా క్లెయిముల విచారణ

• బీఎల్ఓలకు ఈఆర్వో ఆదేశం



క్లెయిమ్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఈఆర్వో నాగ నరసింహారావు

కాకినాడ: ఓటర్ల సర్వేలో భాగంగా ఫారం–7 ద్వారా వచ్చిన ఓట్ల తొలగింపు క్లెయిమ్‌ల వాస్త వికతను నిర్ధారించడంలో బీఎల్వోలు మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిషనర్, ఈఆర్ఓ సీహెచ్ నాగ నరసింహారావు సూచించారు. బుధవారం ఆయన 11, 21, 23, 29, 55, 71, 74, 116, 119, 123 నెంబర్ పోలింగ్ స్టేషన్ల పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐదు కన్నా ఎక్కువ ఓట్ల తొల గింపునకు సంబంధించి వచ్చిన ప్రతిపా దనలపై వాస్తవికతను పరిశీలించారు. అలాగే ఫారం–7 ద్వారా వచ్చిన దరఖాస్తులపై ఆయన ఆరా తీశారు. ఎటువంటి ఫిర్యాదులు, పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకం గా పనిచేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. అక్టోబర్‌లో విడుదలయ్యే మొదటి ముసా యిదా లోపుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బిఎల్‌ఓలు, సూపర్‌వైజరీ అధికారులు ఉన్నారు.

200 మందికి కంటి పరీక్షలు



మహిళ కళ్లను పరీక్షిస్తున్న వైద్యురాలు

కాకినాడ సిటీ: సాంబమూర్తినగర్‌లోని కారుణ్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో దృష్టి ఆసు పత్రి సౌజన్యంతో బుధవారం 200 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మదర్‌థెరిస్సా, జీటీఆర్ నర్సింగ్ కళాశాల, కారుణ్య విద్యా సంస్థల డైరెక్టర్ కాటూరి అబిడిన్ ఆనంద్‌కుమార్, డాక్టర్ మాధవి, డాక్టర్ మహోన్నత్ మాట్లాడుతూ వైద్య సేవలు పొందిన వారికి తమ ఆస్పత్రిలో ప్రత్యేక రాయి తీలు కల్పించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కారుణ్య విద్యాసంస్థల అధినేత్రి వసంతకుమారి, మాజీ కార్పొరేటర్ చిట్నీడి మూర్తి, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల వితరణ



బస్‌పాస్‌లను పంపిణీ చేస్తున్న దాత వెంకటరమణ తదితరులు

కాకినాడ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు వెయ్యి మంది విద్యార్థులకు ఒక దాత ఉచితంగా బస్‌పాస్‌లను సమకూర్చారు. బుధ వారం ఈ బస్సుపాస్‌లను డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఏడో తరగతి వరకు చదివే బాలురకు, 10 వరకు చదువుతున్న బాలికలకు రూ.50 నామమాత్రపు రుసుముతో ఆర్టీసీ బస్‌పాస్‌లను ఇస్తోంది. ఏపీ ఎస్పీ జెడ్పీ ఉన్నతపాఠశాల, కాకినాడలోని అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ స్కూల్‌లో చదువుతున్న సుమారు వెయ్యిమందికి ఏడాది పాటు ప్రయో జనం కలిగేలా సత్య స్కానింగ్ అధినేత కాదా వెంకటరమణ ఆ మేరకు సొమ్ము చెల్లించారు. దాతను ఆర్టీసీ డిపో మేనేజర్ ఎంయూవీ మనో హర్ అభినందించారు. దాత కాదా వెంకటర మణ, ఆర్టీసీ తరఫున బీవీఎస్ఎన్ రెడ్డి, ఎంఆర్ ఎల్ స్వామి పాల్గొన్నారు.

వచ్చే నెల ఆరున శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

కాకినాడ కల్చరల్: స్థానిక రామారావుపే టలోని మునుసూరి సుబ్బారావు, శ్రీమతి రావమ్మ కల్యాణ మండపంలో వచ్చేనెల ఆరో తేదీన శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తు న్నట్టు సంస్కార భారతి సంస్థ కార్యదర్శి బాజిబోయిన వెంకటేష్‌నాయుడు తెలిపారు. నాలుగేళ్లలోపు బాలలకు ఈ పోటీలు నిర్వహి స్తామన్నారు. అలాగే 5 నుంచి 8 ఏళ్ల బాలలు శ్రీకృష్ణ వేషధారణతో పాటు శ్రీకృష్ణ శతక పద్యాలలో ఒకటి విధిగా పాడాలని తెలి పారు. పేర్ల నమోదుకు 98669 31117 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

18 నుంచి చవితి మహోత్సవాలు

కాకినాడ కల్చరల్: స్థానిక సూర్యకళామంది ర్‌లో శ్రీరామసమాజం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18 నుంచి 27వ తేదీ వరకు 129వ గణపతి సం గీత హరికథా మహోత్సవాలు నిర్వహించను న్నట్టు శ్రీరామసమాజం కార్యదర్శి మునుగం టి వెంకట్రావు తెలిపారు. హరికథా గానం, లలిత సంగీత విభావరి, సంగీత గాత్ర కచేరి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలి పారు. సంగీత ప్రియులు హాజరై విజయవం తం చేయాలని మునుగంటి కోరారు.

హార్టీ వెల్కమ్ సీఎం సార్



జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహానికి బుధవారం ఇర్రిపాక గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హెలీప్యాడ్ వద్ద స్వాగతం పలుకుతున్న రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ఎస్పీ సతీష్‌కుమార్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, జగనన్నకు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్తున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి

అసౌకర్యం ఏంటో?

• నిరుపయోగంగా ఎమినిటీ భవనం
• ఎనిమిదేళ్లుగా ఖాళీగా ఉన్న షాపులు
• రూ.కోట్లు వెచ్చించి నిర్మాణం

బాలాజీచెరువు: ఉన్న వనరులను అభివృద్ధి చేసుకో వాలని ప్రభుత్వం విద్యా సంస్థల యాజమాన్యా లను ఆదేశించినా వారిని అలసత్వం వెంటాతూనే ఉంది. స్థానిక జేఎన్‌టీయూకేలో ఎన్నో వనరులు నిరుపయోగంగా ఉన్నాయి. ఎనిమిదేళ్ల క్రితం దాదాపు రూ.2 కోట్లతో స్టూడెంట్ ఎమినిటీ (విద్యా ర్థి సౌకర్య భవనం) పేరుతో విద్యార్థుల సౌకర్యార్థం బ్యాంకింగ్, తపాలా సేవలతో పాటు క్యాంటిన్, బుక్‌స్టాల్ తదితర వసతుల కోసం రెం డు అంతస్తుల్లో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్యాం కింగ్, పోస్టల్ కార్యాలయాలు ఉండగా మొదటి అం తస్తులో కుడి పక్కన క్యాంటిన్‌తో పాటు ఎడమవై పున ఎనిమిది దుకాణాలు ఏర్పాటు చేశారు. వాటిలో ఒక బుక్‌స్టాల్, నెట్ సెంటర్‌కు కేటాయిం చగా మరో రెండింటిలో ఎన్ఎస్ఎస్ కార్యాల యాలు ఏర్పాటు చేశారు. మిగతావన్నీ ఖాళీగా ఉం చారు. ప్లానింగ్‌తో బిల్డింగ్ నిర్మించిన విద్యార్థులకు ఉపయోగకరమైనవి పైన, వాణిజ్యపరంగా పనికి వచ్చేవి కింద ఏర్పాటు చేసి పై అంతస్తు పూర్తిగా నిరుపయోగం చేశారని విద్యావేత్తలు పేర్కొం టున్నారు. లక్షలు వెచ్చించి దీనిని నిర్మించిన అధి కారులు పూర్తిస్థాయిలో వినియోగించలేకపోతు న్నారని వర్సిటీలోని వారే అంటున్నారు.

దివ్యాంగులకు కష్టాలు..

రెండో అంతస్తులోకి వెళ్లడానికి మెట్ల మార్గం పక్కనే లిఫ్ట్ ఏర్పాటు చేయాలనుకున్నా నేటికీ నిర్లక్ష్యంగా వదిలేశారు. వివిధ పనులపై వచ్చే విద్యార్థులతో పాటు దివ్యాంగ విద్యార్థులు అవస్థలు మెట్లు ఎక్క డానికి అవస్థలు పడుతున్నారు. మొదటి అంత స్తులో నెట్, జిరాక్స్ తదితర పనులతో పాటు క్యాం టిన్ కోసం వెళ్లే వారికి, అలాగే రెండో అంతస్తులోకి యోగా హాల్‌కు వెళ్లడానికి వారు నానా ఇబ్బందులు పడుతున్నారు.



రెండో అంతస్తులో నిరుపయోగంగా ఉన్న షాపులు

వినియోగంలోకి తీసుకువస్తాం



స్టూడెంట్ ఎమినిటీ భవనంలో షాపులు ఖాళీగా ఉన్నాయి. బిల్డింగ్ ప్రారం భించిన నాటి నుంచి అవి నిరుపయోగంగా ఉన్నాయి. విద్యార్థులకు అవస రమైన సదుపాయాలకు సంబంధించి నెట్, బుక్‌స్టాల్ వంటివి అన్ని ఒక చోట ఏర్పాటు చేసి అన్ని షాపులు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసు కుంటాము.

– డాక్టర్ కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్, జేఎన్‌టీయూకే

మార్కెట్‌కు రక్షాబంధనం

• రంగురంగుల రాఖీలతో వెలసిన దుకాణాలు
• కొనుగోళ్లలో అక్కా తమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు బిజీ

బోట్‌క్లబ్: అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల ప్రేమాను రాగాలకు సూచకంగా జరుపుకొనే రాఖీ పౌర్ణమి వచ్చేసింది. గురువారం ఉదయం 8.30 ప్రాంతం లో పౌర్ణమి తిథి వెళ్లిపోతుండడంతో కొందరు బుధ వారమే సోదరులకు రాఖీలు కట్టి ఆశీస్సులు తీసు కున్నారు. కానీ సూర్యోదయానికి ఏ తిథి ఉంటే దానినే ఆ రోజు తిథిగా భావించి అధిక శాతం మం ది గురువారం ఈ పండగను చేసుకుంటున్నారు. దీంతో బుధవారం స్థానిక మార్కెట్లు రాఖీ దుకాణా లతో కళకళలాడాయి. ఫ్యాన్సీ షాపులు, బుక్‌స్టాల్స్ వంటి పలు దుకాణాల వద్ద కొత్త స్టాల్స్ ఏర్పాటు చేసి రాఖీలు విక్రయించారు. ఒక్కొక్క రాఖీ రూ.10 నుంచి రూ.300 వరకూ విక్ర యించారు. స్థానిక భానుగుడి సెంటర్, అశోక్‌న గర్, పెద్ద మార్కెట్, గోల్డ్ మార్కెట్ సెంటర్, గాం ధీనగర్, రామారావుపేట, జగన్నాథపురం తదితర ప్రాంతాల్లో తాత్కాలిక రాఖీ విక్రయ దుకాణాలు వెలిశాయి.



అశోక్‌నగర్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండగ

కాకినాడ రూరల్: అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల అను రాగానికి ప్రతీక రాఖీ పండగ అని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రాఖీ పండగ నిర్వహించారు. అడబాల ట్రస్ట్ చైర్మన్ రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, శ్రీనగేష్, అడబాల సత్యనారా యణ, రాఘవరావు తదితరులకు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే కన్నబాబుకు బ్రహ్మ కుమారీల రాఖీ శుభాకాంక్షలు

కాకినాడ రూరల్: రమణయ్యపేట క్యాంపు కార్యాల యంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే కురసాల కన్న బాబుకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పవరం జంక్షన్‌లోని ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మ కుమారీస్ విశ్వ విద్యాలయ కాకి నాడ శాఖకు చెందిన బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యే కన్న బాబుకు రాఖీ కట్టి ఆశీస్సులు అందించారు.



క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కన్నబాబుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

గ్రామాల్లో ధర్మ రక్షాబంధన్

కరప: దేశం కోసం, ధర్మం కోసం ఈ నెల 25వ తేదీ నుంచి గురువారం వరకూ గ్రామాల్లో ధర్మ రక్షాబం ధన్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు తెలిపారు. మండలం గొర్రిపూడిలో ధర్మ రక్షా బంధన్ నిర్వహించి నీకు నేను రక్ష, నీవు నాకురక్ష, మనమిద్దరం ఈ దేశాన్ని, ధర్మాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రఘు తెలిపారు. కరప, పెదపూడి, ప్రత్తిపాడు మం డలాల కన్వీనర్లు ముమ్మిడి పెద్దకాపు, కర్రెడ్ల చక్రి, కె.జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.



అడబాల రత్నప్రసాద్ తదితరులకు రాఖీలు కడుతున్న మహిళలు

స్వీట్ల దుకాణాలు రద్దీగా..

రాఖీ పండుగ సందర్భంగా అన్నా చెల్లెలు స్వీట్లు కొనుగోలు చేసేందుకు దుకాణాలకు రావడంతో అవి కాస్త రద్దీగా మారాయి. కొనుగోలు దారులను ఆకట్టు కునేందుకు రకారకాలు స్వీట్లు తయారు చేసి దుకాణ యజమానులు అందుబాటులో ఉంచారు.

లారీ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు

• ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి

కాకినాడ: లారీ పరిశ్రమకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాకినాడ లారీ ఓనర్స్ అసోసి యేషన్ ఏర్పాటై 60 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బుధవారం సంఘ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ద్వారంపూడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లారీ యజమానుల సంఘ అధ్యక్షుడు ఎస్ఎస్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 1250 మందికి దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్రంలోనే కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రేవు ఎగుమతి, దిగుమతుల్లో కీలకపాత్ర వహించే లారీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి అవసరమైతే సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక లారీ పరిశ్రమకు చెందిన ఎంతోమంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందగలుగుతు న్నారన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్‌ప ర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి మట్టా రామకృష్ణ, కోశాధికారి పైలా రామచంద్రరావు, ఉపాధ్యక్షులు మండల వీర ప్రతాప్, చిక్కాల సుధాకర్, సం యుక్త కార్యదర్శులు కొవ్వూరి సుధాకర్ రెడ్డి, వరిప ల్లి శివ నారాయణ, కన్వీనర్ సాగి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా కాకినాడ

కాకినాడ: నగరాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చి దిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశే ఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 44వ డివిజన్ శారదా దేవి ఆలయ ప్రాంతంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే ద్వారం పూడి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులు ఆయన వెం ట ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందిం చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఇటువంటి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే పేదలకు అన్ని విధాలా మంచి జరుగుతుం దన్నారు. ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీ ర్వదించాలని ఎమ్మెల్యే ద్వారంపూడి విజ్ఞప్తి చేశారు. గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమ స్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సచివాలయ పరిధికి రూ.20 లక్షల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇదే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా ద్వారంపూడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అల్లి రాజ బాబు, ఇమ్మడిశెట్టి వెంకట రమణమ్మ, గూటాల రామకృష్ణ, హిట్లర్ తదితరులు ఉన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి

ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

కాకినడ రూరల్: మండలంలోని ఇంద్రపాలెంలో గణపతి ఆలయం వద్ద ఉన్న పార్కులో ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తి సమితి, మన ఊరు–మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు బుధ వారం ఆవిష్కరించారు. గొప్ప పోరాట పటిమ గల శివాజీ ఆదర్శనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితో యువత దేశభక్తిని పెంపొందించుకుని ముందుకు సాగాలన్నారు. ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, సమితి అధ్యక్షుడు గరిమెళ్ల అన్న పూర్ణయ్యశర్మ, మన ఊరు–మన బాధ్యత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడిశెట్టి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల పునః పరిశీలన

కరప: మండలం వాకాడ గ్రామంలో బుధవారం కాకినాడ ఆర్డీఓ ఎన్‌వీవీ సత్యనారాయణ బీఎల్‌ఓ లతో కలసి ఓటర్ల జాబితా రీ సర్వే చేశారు. గ్రామంలోని 244వ పోలింగ్ స్టేషన్ పరిధిలో 44 మంది ఓటర్లను తొలగించడంపై ఆరా తీశారు. వారు మరణించారా, ఇంకా ఏదైనా కారణంతో తొలగించారా అని ఇళ్లకు వెళ్లి తనిఖీచేశారు. అనం తరం గ్రామంలో జరుగుతున్న రీసర్వే, సరిహద్దు లలో పాతిస్తున్న మక్కురాళ్ల ప్రక్రియను పరిశీలిం చి, సకాలంలో పూర్తిచేయాలని సిబ్బందికి సూచిం చారు. తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, సర్వే ల్యాంగ్ రికార్డ్స్ ఏడీ లక్ష్మీనారాయణ, డీఐఎస్ బీబీ రాజు, ఆర్ఐ పేపకాయల మాచరావు, మండల సర్వేయర్ ఈ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వాకాడలో ఓటర్ల వివరాలను తెలుసుకుంటున్న ఆర్డీఓ సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు

గొర్రిపూడిలో కరపత్రాల పంపిణీ

కరప: ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలోని కేంద్రప్ర భుత్వం ధరలను అదుపుచేయడంలో, నిరుద్యోగ సమ స్యలను పరిష్కరించడంలో విఫలమైందని సీపీఎం జిల్లాకార్యదర్శి ఎం.రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు వచ్చేనెల నాలుగో తేదీవరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గొర్రిపూడి గురజనాపల్లి గ్రామాల్లో ఆయన పార్టీనాయకులతో పర్యటించి కరపత్రాలు పం పిణీ చేశారు.

సీపీఎం నగరభేరి ప్రారంభం

కాకినాడ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతి రేక విధానాలకు నిరసనగా చేపట్టిన నగరభేరిని సీపీఎం జిల్లా నాయకులు దువ్వా శేషుబాబ్జీ బుధవారం ప్రారంభించారు. కలెక్టరేట్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

సీ పోర్టులో మెగా వైద్య శిబిరం

కాకినాడ రూరల్: కాకినాడ సీపోర్టులో సిబ్బంది మహిళా కుటుంబ సభ్యులకు వైద్య సేవల కోసం బుధ వారం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పవర్ జంక్షన్‌లోని ట్రినిటి ఆస్పత్రి, గుడారిగుంట వద్ద లక్ష్మీ ఆస్పత్రి, పెనుమర్తి వద్ద కిరణ్ కంటి ఆస్పత్రి తదితర ఆస్పత్రుల ఆధ్వర్యంలో వైద్యులు 40 ఏళ్ల పైబడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సీపోర్ట్ సీఓఓ మురళీధర్, జాకబ్, ట్రినిటి ఆస్పత్రికి చెందిన డైరెక్టర్ రికీ గూటమ్ తదితరులు పాల్గొన్నారు.



సీపోర్టు వద్ద నిర్వహిస్తున్న వైద్య శిబిరం

సంక్షిప్తంగా..

నేటి నుంచి రాఘవేంద్ర ఆరాధనోత్సవాలు

బోట్‌క్లబ్: స్థానిక లచ్చిరాజు వారి వీధిలో ఉన్న రాఘవేంద్రస్వామి బృందావన సేవా సమితి ట్రస్ట్ 352వ ఆరాధన మహోత్సవాలు గురు వారం నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ జరుగుతాయని సమితి చైర్మన్ కేవీవీ భగీరథ శర్మ బుధవారం విలేకర్లకు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చాలని కోరారు.

చోరీపై కేసు నమోదు

కాకినాడ రూరల్: కాకినాడ మధురానగర్‌లో ఓ ఇంట్లో జరిగిన చోరీకి సంబంధించి ఆలస్యంగా వచ్చిన ఫిర్యాదు మేరకు ఇంద్రపాలెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై దేవ సుధ వివరాల ప్రకారం మధురానగర్‌కు చెందిన పోలవరపు అరుణ ఇద్దరు పిల్లలతో తన ఇంట్లో ఒక ఫ్లోర్‌లో నివాసం ఉంటూ మరో ఫ్లోర్‌ను అద్దెకు ఇచ్చారు. భర్త విదేశాల్లో ఉంటున్నారు. ఈనెల 17న ఇంట్లో ఊడుస్తుండగా ఉంగరం కని పించడంతో బీరువాలో తనిఖీ చేయగా అం దులోని బంగారు ఆభరణాలు కనిపించలేదు. తాళాలు కూడా దగ్గరలోనే టేబుల్‌లో ఉండటం తో తెలిసినవారే ఈ పని చేసి ఉంటారని బాధి తురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుమారు రూ.3 లక్షల విలువైన బంగారు ఆభరణాల చోరీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్

కాకినాడ లీగల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్లు (డాక్యుమెంట్ రైటర్లు) సంక్షేమ సంఘ పిలుపు మేరకు బుధవారం కాకినాడ దస్తావేజు లేఖర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పాటు సర్పవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పెన్‌డౌన్‌ను చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర దస్తావేజు లేఖర్లు సంఘ సమావేశంలో భాగంగా ఈ నెల 30, 31 తేదీల్లో పెన్‌డౌన్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సంఘ అధ్యక్షుడు గోవిందరావు చెప్పారు. గురువారం కూడా పెన్‌డౌన్ చేస్తున్నట్టు సంఘం నాయకులు తెలిపారు.

పురుగు మందులు పిచికారీ చేయొద్దు

కరప: సార్వాలో ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉందని, రైతులు త్వరపడి పురుగు మందులు పిచికారీ చేయవద్దని ఏఈఓ ఎస్.సత్యనారాయణ, వీఏఏ ఎస్.స్వర్ణతేజ సూచించారు. కొరిపల్లి గ్రామంలో నిర్వ హిస్తున్న వైఎస్సార్ పొలంబడిలోని రైతులతో సమావే శమై వ్యవసాయాధికారులు పంట పరిస్థితిపై చర్చిం చి, పలు సూచనలు ఇచ్చారు.

సీవైఎఫ్ మూర్తి రాజుకు లండన్ అవార్డు



కాకినాడ: యువతను ఆధ్యాత్మికంగా నడిపిం చేందుకు చేస్తున్న కృషికి గాను సీవైఎఫ్ ఇంట ర్నేషనల్ డైరెక్టర్ బీహెచ్‌వీ మూర్తిరాజుకు యునైటెడ్ కింగ్‌డమ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ప్రకటించింది. కాకినాడకు చెందిన మూర్తి రాజుకు వచ్చేనెల 14న లండన్ పార్లమెంట్‌లో ఈ అవార్డును అందజేయనున్నారు. యూకే మంత్రి గరీత్ రిచర్డ్ థామస్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధ్యక్షుడు, సీఈవో సంతోష్ శుక్లా ఈ అవార్డును అందజేస్తారు. 1997లో స్థాపించిన ఈ సంస్థ పాతికేళ్లుగా చేస్తున్న సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి ఆయనను ఈ అవా ర్డుకు ఎంపిక చేసినట్టు సీవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి జాన్‌విక్లీఫ్ తెలి పారు. దాదాపు 13 దేశ విదేశాలలో తెలుగుయువతకు ప్రత్యేక తరగతులు నిర్వహించి చైతన్యవంతులను చేశారన్నారు. మూర్తిరాజును ప్రముఖ సువార్త ప్రసంగీకులు బ్రదర్ అనిల్‌కుమార్, మంత్రులు విశ్వరూప్, చెల్లుబో యిన వేణు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పలువురు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు అభినదించారు.

ఘనంగా శఠగోపాచార్యుల వర్ధంతి

కాకినాడ కల్చరల్: కాకినాడలోని గాంధీ భవన్ స్థల దాత, వ్యవస్థాపకులలో ఒకరైన కొమాండూరి శఠగోపాచార్యులు వర్ధంతిని బుధవారం గాంధీ భవ న్‌లో నిర్వహించారు. గాంధీభవన్ అధ్యక్షుడు వీఎల్ గాంధీ, అల్లూరి సురేం ద్ర, జి.విశ్వేశ్వరరావు, రాంకుమార్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ కె.కొండల రావు, ఎ.రామకృష్ణారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. స్థల దాత సమాజ సేవలను వక్తలు కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.